క్లుప్తంగా

గిరి ప్రదక్షిణ



ఖాద్రీ కొండపై గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులు

కదిరి అర్బన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం భక్తులు కదిరి కొండ చుట్టూ గిరిప్రదక్షిణ చేశారు. ఈసందర్భంగా గిరిప్రదక్షిణ చేసే భక్తులకు ఖాద్రీ లక్ష్మీనరసింహ సేవా సమితి సభ్యులు కుమ్మరవాండ్లపల్లిలో మజ్జిగ, మంచి నీటి ప్యాకెట్లను అందజేశారు.

కదిరి విద్యార్థికి నగదు అవార్డు



ఆర్టీసీ ఈడీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న అఫ్రిన్

కదిరి అర్బన్: కదిరి ఆర్టీసీ డిపో డ్రైవర్ రహంతుల్లా కుమార్తె అఫ్రిన్‌కు గురువారం విజయవాడలో జరిగిన సీసీఎస్ రాష్ట్ర మహాసభల్లో ఏపీఎస్ ఆర్టీసీ ఈడీ విజయరత్నం రూ.1500 నగదు అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ ఏడాది పదో తరగతిలో ఉత్తమ మార్కులు (596)సాధించినందుకు అవార్డును అందజేసినట్లు కదిరి డిపో సీసీఎస్ డెలిగేట్లు ఎన్వీ రమణ, సుబ్బారెడ్డి తెలిపారు.

వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శికి సన్మానం



చౌడప్పను సన్మానిస్తున్న దృశ్యం

తాడిమర్రి: ఇటీవల వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చౌడప్పను గురువారం దళిత సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. దళిత నాయకులు రామగిరి బత్తిని వీరనారయణ, కంబదూరు జడ్పీటీసీ గుద్దిళ్ల నాగరాజు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గొట్లూరు సొసైటీ చైర్మన్‌గా రామాంజనేయులు

ధర్మవరం రూరల్: గొట్లూరు సహకారం సంఘం త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా మేకల రామాంజనేయులు, సభ్యులుగా పోతుకుంట రవి, వెంకటేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ధర్మవరం రూరల్: గరుడంపల్లి గ్రామ సమీపంలో గురువారం పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా నిందితుల నుంచి రూ.14,350 నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు.

అర్హులకు ఈ-క్రాప్ బుకింగ్ చేయండి

ఓడీచెరువు: మండల వ్యాప్తంగా వ్యవసాయ అధికారులు అర్హులైన రైతులకు ఈ- క్రాప్ బుకింగ్ చేయాలని రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ నేతలు కోరారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికి మాత్రమే ఈక్రాప్ బుకింగ్ చేసిన అర్హులైన రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. అర్హులైన రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో నష్టపోయిన రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని విన్నవించారు. రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి మున్నా, రైతు సంఘం నాయకుడు రామచంద్ర పాల్గొన్నారు.

వృత్తి విద్యపై అవగాహన పెంచుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న జీసీడీఓ సంపూర్ణ

నల్లచెరువు: విద్యార్థులకు వృత్తి విద్యపై అవగాహన పెంచుకోవాలని జీసీడీఓ సంపూర్ణ పేర్కొన్నారు. కదిరిలో విద్యార్థులు శిక్షణ పొందుతున్న కేంద్రాలను జిల్లా జీసీడీఓ, ఒకేషనల్ కో ఆర్డినేటర్లు మధు మనోహర్, కృష్ణ చైతన్య గురువారం పరిశీలించారు. దేవిరెడ్డిపల్లిలోని ఆదర్శపాఠశాలలో ఇంటర్ ఒకేషనల్ కోర్సు చదువుతున్న విద్యార్థులకు కదిరిలోని యమహా, హోండా, టీవీఎస్, హీరో షోరూంలలో సేల్స్ సర్వీస్, స్పేర్ పార్ట్స్‌పై ప్రతేక అవగాహన కల్పిస్తున్నారన్నారు. విద్యార్థులకు దసరా సెలవుల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్న ఒకేషనల్ టీచర్ సల్మాను జిల్లా అధికారులు అభినందించారు.

కరుణించు.. కాత్యాయని

సాక్షి బృందం: శరన్నవరాత్రి ఉత్సవాలు ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం ఆయా ఆలయాల్లో అమ్మవార్లను అర్చకులు వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



ధర్మవరం అర్బన్: మీనాక్షి దేవిగా వాసవీమాత



ధర్మవరం అర్బన్: రాజరాజేశ్వరిదేవిగా దుర్గమ్మ



ధర్మవరం అర్బన్: వేంకటేశ్వరుడిగా లక్ష్మీచెన్నకేశవస్వామి



ముదిగుబ్బలో పార్వతీదేవిగా వాసవీ మాత



కదిరి టౌన్: ఖాద్రీ ఆలయంలో త్రివిక్రమ అలంకారం



కదిరి టౌన్: వారాహిదేవిగా మరకత మహాలక్ష్మి



దాడితోటలో లలిత త్రిపుర సుందరిదేవిగా పెద్దమ్మతల్లి



తనకల్లులో అన్నపూర్ణ దేవి అలంకరణలో వాసవీమాత



పట్నంలో అన్నపూర్ణదేవిగా కన్యకాపరమేశ్వరి మాత



బత్తలపల్లి కూడలిలో దాక్షయనిగా అమ్మవారు



పుట్టపర్తిలో కాత్యాయనిగా గ్రామదేవత సత్యమ్మ



అమడగూరులో త్రిపుర సుందరిదేవిగా చౌడేశ్వరి



ధర్మవరంలో గౌరీదేవిగా సాలేవీధి పెద్దమ్మ తల్లి



పూజలందుకున్న చెన్నేకొత్తపల్లి కొల్లాపురమ్మ




ధర్మవరంలో మీనాక్షిదేవిగా శివానగర్ విజయచౌడేశ్వరి



బత్తలపల్లి : వెంకటగారిపల్లిలో బాటమ్మ అమ్మవారు



బత్తలపల్లిలో అలంకారంలో కొల్లాపురమ్మ



తలుపులలో పూజలందుకున్న అమ్మవారు



కదిరిలో అన్నపూర్ణ దేవిగా వాసవీమాత

గ్రామాలను శుభ్రంగా ఉంచుకుందాం



ఎన్పీకుంటలో చెత్త ఊడుస్తున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచు చల్లా కరుణాకర్‌నాయుడు

ఎన్పీకుంట: గ్రామాలను శుభ్రంగా ఉంచుకుందామని జడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య ప్రజలకు సూచించారు. స్థానిక సర్పంచ్ ఆంజినమ్మ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ చెత్త ఊడ్చారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో క్లాప్ మిత్రలను సన్మానించారు. ఎంపీడీఓ పార్థసారథి, డిప్యూటీ ఎంపీడీఓ మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, మండల రిసోర్స్‌పర్సన్ మనోహర్ పాల్గొన్నారు.

బత్తలపల్లి: దంపెట్ల పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు సర్పంచు చల్లా కరుణాకర్ నాయుడు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి భారతి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిశేషయ్య, వెంకటనారాయణ, నాగేష్, నారాయణస్వామి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాడిమర్రి: మండల కేంద్రంలో గురువారం స్వచ్ఛత హీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ వెంకట రంగారావు, తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి ఎంపీడీఓ కార్యాలయం నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు రోడ్డుకు ఇరువైపులా రోడ్డు శుభ్రం చేశారు. అనంతరం పీహెచ్‌సీలో స్వచ్ఛతా శిబిరం ఏర్పాటు చేసి పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. వైద్యాధికారులు హరిత, గోవర్ధన్ నాయుడు, ఏఓ నాగేంద్ర, ఏపీఓ అనిల్ కుమార్‌రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ రామ్‌కుమార్, పీహెచ్ఎస్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.



పుట్టపర్తిలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న ఆర్డీఓ సువర్ణ, కమిషనర్ క్రాంతికుమార్

ధర్మవరం రూరల్: పోతుకుంట బృందావని కాలనీలో గురువారం స్వచ్ఛతాసేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లను డీడీఓ జనార్ధన్‌రావు, ఎంపీడీఓ సాయిమనోహర్, సర్పంచ్ నాగవేణి ఘనంగా సన్మానించారు.

పుట్టపర్తి టౌన్: ప్రతి ఒక్కరూ స్వచ్ఛ పుట్టపర్తిలో భాగస్వాములు కావాలని ఆర్డీఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ కోరారు. స్వచ్ఛహిత సేవా కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ డిపో సమీపంలో చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యంపై నిఘా పెంచాలి



సిబ్బందికి సూచనలిస్తున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

చెన్నేకొత్తపల్లి: కర్ణాటక మద్యం జిల్లాలోకి రాకుండా నిఘా మరింత పెంచాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన అసిస్టెంట్ డీసీ నరసింహులుతో కలిసి స్థానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను తనిఖీ చేశారు. చెన్నేకొత్తపల్లి స్టేషన్ కర్ణాటక సరిహద్దులో ఉంటుందని, అందువల్ల ఇక్కడి సిబ్బంది మద్యం అక్రమ రవాణా జరగకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలన్నారు. అలాగే పాత నేరస్తులపై నిఘా పెంచాలని ఆదేశించారు. వారి వెంట సీఐ ఫరూక్ ఆజాం, ఎస్ఐ శివప్రసాద్ సిబ్బంది ఉన్నారు.

ధర్మవరం అర్బన్: స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ను ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఏఈఎస్ నరసింహులు గురువారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు సిబ్బందికి పలు సూచనలు చేశారు. నాటుసారా తయారీని పూర్తిగా నిర్మూలించడంతోపాటు కర్ణాటక మద్యం రవాణాను అరికట్టాలని ఆదేశించారు. నిరంతరం రూట్ వాచ్‌లు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ధర్మవరం ఎక్సైజ్ సీఐ చంద్రమణి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

చిలమత్తూరు: కర్ణాటక రాష్ట్రంలోని బాగేపల్లి విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని మరవకొత్తపల్లికి చెందిన ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. పని ముగించుకొని తిరిగి వస్తున్న క్రమంలో విద్యుత్ కార్యాలయం వద్ద ఉన్న స్పీడ్ బ్రేకర్ వద్ద బస్సు.. ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. తీవ్రంగా గాయపడిన లక్ష్మీనారాయణను బెంగళూరుకు తరలించారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

కదిరి టౌన్: భర్త, అత్తమామలు వేధింపులు భరించలేక ఓ మహిళ ఆత్మహత్యకు యత్నించింది. పోలీసులు తెలిపిన వివరాలు..పట్టణంలోని రాయచోటి రోడ్డు మేకలమాబువీధికి చెందిన సయ్యద్ జహీర్ అహ్మద్ కుమార్తె సయ్యద్ నస్రీన్‌కు 13 ఏళ్ల క్రితం తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన వీఆర్ మహమ్మద్ ముజమిన్ అనే వ్యక్తితో పెళ్లి జరిగింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం కలిగింది. అయితే మగ పిల్లల సంతానం లేని కారణంగా రూ.20 లక్షలు డబ్బు, 20 తులాలు బంగారంతో అదనపు కట్నం తీసుకొని రావాలని భర్త, అత్తమామ, ఆడబిడ్డ వేధించి కొట్టి ఇబ్బంది పెట్టడంతో వారం రోజుల క్రితం నస్రీన్ పుట్టింటికి వచ్చింది. గురువారం ఆమె భర్త, అత్త, మామ, ఆడబిడ్డలు నస్రీన్‌కు ఫోన్ చేసి నీవు విడాకులైనా ఇవ్వాలని లేని పక్షంలో నీవు చనిపోతే మా అబ్బాయికి వేరే పెళ్లి చేస్తామని ఫోన్ చేసి బెదిరించారు. తీవ్రమనస్థాపానికి గురైన ఆమె బ్లేడ్‌తో చేయి కోసుకొని ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఆమె భర్త, అత్తమామ, ఆడబిడ్డపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వి.నారాయణరెడ్డి తెలిపారు.

సేంద్రియ వ్యవసాయం లాభదాయకం



కోటపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ సనావుల్లా

తనకల్లు: సేంద్రియ వ్యవసాయం లాభదాయకమని ఏడీఏ సనావుల్లా రైతులకు సూచించారు. కోటపల్లిలో గురువారం సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. సేంద్రియ ఎరువుతో ఖర్చును తగ్గించుకోవడంతో పాటు భూమిని సారవంతంగా ఉంచుకోవచ్చన్నారు. మానవ ఆరోగ్యాన్ని కపాడుకోవచ్చన్నారు. ఆవు పేడ, మూత్రంతో ఘన, ద్రవ జీవామృతాన్ని తయారు చేసుకొని పిచికారి చేయడం వల్ల పంటను చీడల పీడల నుంచి రక్షించుకోవచ్చన్నారు. అలాగే యూరియా బదులు 500 ఎంఎల్ నానో యూరియా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ భారతి, ఎంపీఈఓ రవీంద్రా నాయక్, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి

పుట్టపర్తి అర్బన్: జిల్లాలోని అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ,అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో జాయింట్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమస్యలను ఐసీడీఎస్ పీడీ ప్రమీల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదిగా కొంత మంది జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, కూరగాయల బిల్లులు, కేంద్రాల అద్దెలు, రిటైర్‌మెంట్ బెన్ ఫిట్స్ తదితర బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని జీఓ ఉన్నా రాజకీయ జోక్యంతో పట్టించుకోలేదన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రంగమ్మ, 12 ప్రాజెక్టుల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

కార్మిక చట్ట సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలి



ప్లకార్డులతో నిరసన చేస్తున్న సీఐటీయూ నాయకులు

కదిరి టౌన్: కార్మిక చట్ట సంరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం స్థానిక టవర్‌క్లాక్ వద్ద కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ కార్మికులను దోచుకునేందుకు అనేక చట్టాలను సవరిస్తోందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి రోజుకు 10 నుంచి 13 గంటల పని చేసేలా చట్టాన్ని సవరించిందన్నారు. రోజుకు 8 గంటల పని విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సాంబశివ, జగన్మోహన్, బాబ్జాన్, రామ్మోహన్, మున్సిపల్ కార్మికులు తిరుపాల్, రాజు, చిన్నకృష్ణ, దివాకర్, హరి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి మృతి



మహబూబ్‌బాషా అంత్యక్రియలకు ఆర్థికసాయం చేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

కదిరి అర్బన్: కదిరి ఆర్టీసీ డిపోలో సూపర్‌వైజర్‌గా పని చేసి రిటైర్డ్ అయిన మహబూబ్‌బాషా(71) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి అంత్యక్రియలకు రిటైర్డ్ ఉద్యోగుల అసోషియేషన్ రూ.5 వేలు, వాల్మీకీ పవన్‌కుమార్‌రెడ్డి రూ.5 వేలు మొత్తం రూ. 10 వేలు మృతుని కుమారుడు దాదాపీర్‌కు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు హరిమోహన్,మస్తాన్‌వలీ,బాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ ఫార్మసిస్ట్ డే

ధర్మవరం అర్బన్: పట్టణంలోని స్వాతి క్లినిక్‌లో గురువారం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ ఫార్మసిస్ట్ డేను ఘనంగా నిర్వహించారు. ధర్మవరం కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్రీనాథ్, యువర్స్ ఫౌండేషన్ సభ్యులు కేక్ కట్ చేశారు. ఫార్మసిస్టులు సమాజానికి చేస్తున్న సేవలను వక్తలు వివరించారు. యువర్స్ ఫౌండేషన్ సభ్యులు శీలా నాగేంద్ర, జయరాం, రాధాకృష్ణ, సుంకు సుకుమార్, రమేష్‌బాబు, బీవీ సుబ్బారావు, పోలా ప్రభాకర్, చాంద్‌భాష, వైకె శ్రీనివాసులు, సత్రసాల మల్లికార్జున, కేతా లోకేష్, బాలం ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



రోడ్డు పక్కకు దూసుకెళ్లిన కారు

బత్తలపల్లి: అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై కట్టకిందపల్లి సమీపంలో గురువారం సాయంత్రం త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన సమాచారం.. కొత్తచెరువు గ్రామానికి చెందిన అయ్యన్నగారి బాబు వివాహ వేడుకలకు ఆహ్వానించేందుకు కారులో ముదిగుబ్బకు వెళ్లి తిరుగు పయనమయ్యాడు. కట్టకిందపల్లి సమీపంలోకి రాగానే కారు టైరు పంక్చర్ కావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. కారులో బాబుతో పాటు మరొకరు క్షేమంగా బయటపడ్డారు.

‘లోక్ కళ్యాణ్ మేళా’పై అవగాహన



సదస్సులో మాట్లాడుతున్న మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి

ధర్మవరం: లోక్ కళ్యాణ్ మేళాపై వీధి వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నామని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి, మున్సిపల్ కమిషనర్ సాయికృష్ణ తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం వీధి వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం స్వానిధి 2.0 లోక్ కళ్యాణ్ మేళా పథకం ద్వారా వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులకు రూ.15 వేల నుంచి రూ.50 వేల వరకు రుణాలు ఇస్తామన్నారు. సకాలంలో రీ పేమెంట్ చేసిన వారికి 7 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుందని వివరించారు. అనంతరం వీధి వ్యాపారులకు వైద్య పరీక్షలు చేయించారు. లోక్ కళ్యాణ్ మేళా ప్రోగ్రాం టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయభాస్కర్, టీఎంసీ లక్ష్మీనారాయణ, మెప్మా ఆర్‌పీలు, సీఓలు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో వందశాతం ఫలితాలు

కదిరి అర్బన్: ఇటీవల ఎస్కే యూనివర్సిటీ విడుదల చేసిన 2024–25కు సంబంధించి సెకండ్, ఫోర్త్ డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వందశాతం ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. స్మిత తెలిపారు.ఈ మేరకు ఆమె గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. సింగిల్ మేజర్ గ్రూపులైన సెరికల్చర్, జువాలజీ, కెమిస్ట్రీ, బోటనీ, ఉర్దూలో వందశాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి 6వ సెమిస్టర్ లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్‌లో 100 శాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ఓడీచెరువు (అమడగూరు): స్వస్థ్ నారీ– సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అమడగూరు వైద్యాధికారి అపర్ణ పేర్కొన్నారు. పూలకుంటపల్లిలో గురువారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగాదేవి, ఆరోగ్య సిబ్బంది, అంగన్ వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ముదిగుబ్బ: మలకవేమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సానేవారిపల్లిలో గురువారం స్వస్థ్ నారీ– సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు, మానసిక వైద్య సేవలు తదితర వాటిపై డాక్టర్ గాయత్రి అవగాహన కల్పించారు. ఎంపీహెచ్ఈఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీహెచ్ఎస్ రవిశంకర్, అలివేలమ్మ, సీహెచ్ఓ భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

రాగి తీగ చోరీ

తలుపుల: మండల కేంద్రంలోని తలుపుల– బట్రేపల్లి మెయిన్ రోడ్డుపై జిందేశ్ వాటర్ ప్లాంట్ పక్కనున్న విద్యుత్ మినీ ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని రాగి తీగను ఎత్తుకెళ్లారు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పనిభారం తగ్గించాలి

పుట్టపర్తి టౌన్: గ్రామీణ తపాల ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని తపాలా ఉద్యోగుల సంఘం హిందూపురం డివిజనల్ సెక్రటరీ రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. గతంలో రోజువారి పని గంటలు 4 నుంచి 5 గంటల మాత్రమే ఉండగా ఇప్పుడు 8 నుంచి 10 గంటలు పనిచేయాల్సి వస్తోందని తెలిపారు. ఉన్నతాధికారులు ఆర్‌డీలు, ఎస్‌బీ, ఎస్ఎస్ఏ, ఆర్‌పీఎల్ఐ, ఐపీపీబీ చేయాలని తీవ్రమైన ఒత్తిడి చేస్తుండటంతో ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు టార్గెట్లను విధించడం ఆపాలని కోరారు.

కంటి వైద్య శిబిరం

నల్లమాడ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. వైఎస్సార్ జిల్లాలోని పుష్పగిరి కంటి ఆస్పత్రి యాజమాన్యం సహకారంతో వైద్య శిబిరం నిర్వహించినట్లు నిర్వాహకులు యర్రవంకపల్లి లోకేష్, నాగారెడ్డిపల్లికి చెందిన ఎల్ఐసీ ఏజెంట్ చంద్ర తెలిపారు. వైద్య శిబిరంలో 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సల కోసం 100 మందిని ఎంపిక చేసి పుష్పగిరి ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. ఆస్పత్రి సిబ్బందితో పాటు నాయకులు మైలే శంకర, సీపీఐ మండల వల్లిపి వెంకటరమణ, యర్రా రమేష్, రాజేష్ నాగభూషణనాయుడు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.